విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00

## ప్రజలకు పోలీసుల అవగాహన సదస్సు..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 15 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామంలో గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వివరాల్లోకి వెళితే జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ సూచనల మేరకు వెంకట్రావు పల్లె గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీసు అవగాహన సదస్సు మంగళవారం రోజున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం దృశ్య గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.రాత్రి సమయంలో ఆరుబయట లేదా మేడపైన నిద్రించేవారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మీ యొక్క ఇళ్లకు తాళాలు పటిష్టంగా వేసుకోవాలన్నారు.అలాగే రాత్రి సమయంలో బయట పడుకునే వారు విలువైన వస్తువులను ఒంటిపై ధరించరాదన్నారు.అలాగే యువత చెడు మార్గంలో వెళ్లకుండా,సరైన మార్గం నేర్చుకోవాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటితో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు,చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య ఎదురైనచో డయల్ 100 కు కాల్ చేసినట్లయితే పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## తాగునీటి ఇందిరమ్మ ఇండ్లు భూ భారతి వంటి
## పథకాల పై అధికారులతో సమీక్ష



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రోజు కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి తాగునీటి సమస్య , ఇందిరమ్మ ఇండ్లు , భూ భారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోవు మే , జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు , బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని , అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను , హైర్ బోర్ వేల్ ను ముందుగానే 2 ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని , మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు.అధికారులు భూ భారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు , కుల ధృవీకరణ , ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అంద జేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో , మున్సిపాలిటీలలో దరఖాస్తులు అందజేయాలని , దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింప జేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి , భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , ఎస్.ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ , మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్ , జిల్లాలోని తహసిల్దారులు , ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్లు , ఎంపీ ఓలు , హౌసింగ్ అధికారులు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీ నివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ



**-నాయనమనోహరంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ...**
**-స్వర్ణగిరిలో 3500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..




**జమ్మికుంట, ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి):** బాలవికాస స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో అంబాల సుమలత శ్రీనివాస్ దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా మడిపల్లి గ్రామ ప్రజలతో పాటు ఆ ఊరు మీదిగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల దాహార్తి తీర్చేందుకు బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ మహిళలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇలాంటి సేవ భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ వేసవి సీజన్ లో గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తోపాటు చలివేంద్రం ఏర్పాటు చేసిన దాత అంబాల సుమలత లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు నేరెళ్ల రాజమల్లు గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, తాళ్లపల్లి అంజి, బాల వికాస వికాస స్వచ్ఛంద సేవ సంస్థ కోఆర్డినేటర్స్ అగ్గి స్వాతి, మహమ్మద్ ఆసియా బాలవికాస మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే
## పథకాల పై దిశ సమావేశం..



**-హాజరుకానున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**
**-సంబంధిత శాఖ అధికారులు సరైన జాబితా పూర్తి సమాచారంతో రావాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 15 / మన వార్త** జిల్లా ప్రతినిధి తేది 16.04.2025 బుధవారం రోజు జిల్లా సమన్వయ పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశమునకు సంబంధిత శాఖ అధికారులు సరైన జాబితా , పూర్తి సమాచారంతో రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో రేపు జరిగే దిశ మీటింగ్ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతున్నందున కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరిగే పథకాల పై 2024-2025 , తేది 01.07.2024 నుండి 31.03.2025 ఆర్థిక సంవత్సరమునకు సంబందించిన పూర్తి సమాచారం తయారు చేసుకొని సమావేశంకు సకాలంలో హాజరు కావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**-పద్మశాలి సేవా సంఘం సభ్యులు..**

**కొడిమ్యాల:ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి)**

కొడిమ్యాల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాచర్ల ప్రకాష్ గత వారం మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం రాజేశం ఉపాధ్యక్షులు మంచాల భూమేష్ కార్యదర్శి కైలాసాని సత్యనారాయణ సభ్యులు భోగ రాకేష్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా..మృతుడి కుటుంబానికి పద్మశాలి కుల సభ్యుల ఆధ్వర్యంలో తలో ఇంత అందరి వద్ద పోగు చేసి 18 వేల రూపాయలు ఆర్థిక సహాయం. మృతుడి భార్య కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేయడం జరిగింది ఇకముందు కూడా మేము మీ కుటుంబానికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు ఏ అవసరం వచ్చిన ఆపద వచ్చిన మేము అందుబాటులో ఉంటామని కుల సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచర్ల ప్రకాష్ చాలా మంచివారని వారు మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు వారి కుటుంబానికి పద్మశాలి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేశం ఉపాధ్యక్షులు బుమేష్ కార్యదర్శి సత్యనారాయణ సభ్యులు భోగ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం




**-నిజాంపేట గ్రామంలో మెగా వైద్య శిబిరం విజయవంతం..**

**-హాజరైన తాసిల్దార్, ఎస్సై.. ఇతర అధికారులు..**

**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 15**

గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని నిజాంపేట సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్ కొనియాడారు.మంగళవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మళ్లీ నిజాంపేట మండలంలో కొనసాగిస్తే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా నిజాంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఉమేష్ రఘు ప్రసాద్, సాయి సురమి, అభినవ్, చంద్రశేఖర్, అరుణ్ కాంత్ రెడ్డి, ప్రణీత, శ్రీ చరిత్రశిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి. జి . శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్ రావు, లక్ష్మణ్ యాదవ్ , వంగరీ కైలాస్ ,తోట శ్రీనివాస్, మాధవరెడ్డి, తిరుపతి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిపల్లి అమర సేవా రెడ్డి, పంజ మహేందర్, సుధాకర్ తో పాటుగా నరేందర్ , వినయ్ గౌడు, %ూ%. తిరుపతి, మహేష్, తమ్ముళి రమేష్
తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ని సన్మానించిన దళిత సంఘాల నాయకులు




**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 15**

నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్, ను నిజాంపేట మండల దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్,జనగామ స్వామి, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం

**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 15**

నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రజా సేవలో సిద్దం ఉజ్వల్ రెడ్డి

**-సొంత నిధులతో మూడు బోర్లు..**

**జహీరాబాద్, ఏప్రిల్ 15 (మన వార్తా):** రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయి అనుకుంటున్న తరుణంలో, ప్రజా సేవలో నేనున్నానంటూ డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి ముందుకొస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి గతం నుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. నాయకుడంటే ఇలా ఉండాలి అంటూ ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తు చేస్తున్నారు. ఉజ్వల్ రెడ్డి నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా తాజాగా జహీరాబాద్ పట్టణంలో మూడు మంచినీటి బోర్లను వేయించి పేద ప్రజల దాహం తీరుస్తున్నారు. పట్టణంలో పలు కాలనీలలో నీటి సమస్య ఉందని స్థానిక ప్రజలు తన దృష్టికి తేవడంతో నేను ఉన్నాను మీ సమస్య పరిష్కారం చేస్తానని ఇచ్చిన మాటకీ కట్టుబడి ఉండి స్వయం కృషితో పట్టణంలోని రాంనగర్ లో రెండు బోర్లు, గాంధీనగర్ లో ఒక బోరు ఉజ్వల్ రెడ్డి తన సొంత నిధులతో వేయించారు. బోరు వేసే ముందు పూజా నిర్వహించి కొబ్బరికాయ కోట్టి బోరు తవ్వకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డికి కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన లబ్ధిదారులు




**చేగుంట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 15**

చేగుంట మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు, అనంతరం స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు, సిపిఎం జిల్లా నాయకురాలు బాలమని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 108 డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం జరిగిందని ఇప్పటివరకు నిరుపేదలైన అర్హులకు డబల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వడం లేదంటూ ఆమె ప్రశ్నించారు, గత నాలుగు రోజులుగా లబ్ధిదారులు ఆందోళన చేపట్టిన అధికారులు మాత్రం స్పందించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు, అద్దె ఇళ్లలో ఉండి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గుర్తించి జాబితాను తయారు చేయడం జరిగిందని, జాబితాలో తమ పేర్లు రావడంతో ఎంతో సంతోషించామని, మా పేదల కల నెరవేరిందని అనుకునే సమయంలో కల కలగానే మిగిలిపోయిందని లబ్ధిదారులు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైన అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని లేకపోతే అర్హులైన వారితో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు, ఈ విషయంపై తహసిల్దార్ శ్రీకాంత్ వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకపోవడం జరిగిందని అధికారుల ఆదేశాలు రాగానే అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నాయకులు బాలమణి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నరసయ్య, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సైదాపూర్ మండల శాఖ అధ్యక్షునిగా సదాశివ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరెడ్డి నియామకం





**సైదాపూర్ (హుజురాబాద్) ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి):**

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సైదాపూర్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ సందర్భంగాసైదాపూర్ మండల శాఖ ఎన్నిక కోసం ఎన్నికల పరిశీలకులుగా బొంగానీ రమేశ్ రాష్ట్ర కౌన్సిలర్, వోడ్నాల రాంకిరణ్ రాష్ట్ర కౌన్సిలర్ లు వ్యవహరించారు. అలాగే వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఏరియర్స్ ఇస్తూ, పి ఆర్ సి అమలు చేయాలని, ట్రెజరీలలో పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని కోరారు. అనంతరం సైదాపూర్ మండల శాఖకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడుగా ఎం. సదాశివ్ ప్రైమరీ స్కూల్ లెఫ్ట్ ప్రధానోపాధ్యాయులు అమ్మనగుర్తి, ఉపాధ్యక్షులుగా టి. సత్యనారాయణ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎక్లాస్పూర్,పి. ప్రతిమ స్కూల్ అసిస్టెంట్ వెంకెపల్లి, ప్రధాన కార్యదర్శిగా బీ .తిరుపతిరెడ(గణితం) జిల్లా పరిషత్ హై స్కూల్ దుద్దెనపల్లి, కార్యదర్శులుగా కే. గిరిధం జిల్లా పరిషత్ హై స్కూల్ వెంకెపల్లి, కే వెంకటరమణ సెకండ్ గ్రేడ్ టీచర్ గొల్లగూడెం, ఆడిట్ కమిటీ కన్వీనర్ సీ హెచ్ భాగ్యలక్ష్మి స్కూల్ అసిస్టెంట్ దరి దుద్దెనపల్లి, జిల్లా కౌన్సిలర్స్ సభ్యులు బీ అజయ్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ దుద్దెనపల్లి, బొంగాని రమేశ్ రాయికల్, వాడ్నీల రాంకిరణ్ జిల్లాపరిషత్ వెంకెపల్లి, బుర్రు శ్రీనివాస్ %ూ+ుూ% ఎక్లాస్పూర్ లు ఎన్నికైనట్లు రామ్ కిరణ్, రమేష్ లు ప్రకటించారు. కాగా సదాశివ్, తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పలు ఉపాధ్యాయులు, డిటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**

**వేములవాడ , ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతిపాదించిన 240 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 119 ఐకేపి, 21 పాక్స్, 7 మెప్మా, 1 డి .సి.ఎం.ఎస్. మొత్తం 148 కేంద్రాలను ఓపెన్ చేశామని, మరో రెండు రోజుల వ్యవధిలో మిగిలిన 92 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకుని వచ్చే ధాన్యం తేమ శాతం , ఇతర ప్రమాణాలను చెక్ చేసి ఎఫ్.ఏ.క్యు ఉన్న ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసీ ఓ.పి.ఎం.ఎస్.లో ఎంట్రీ చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్రక్ షీట్స్ ప్రకారం సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ఖాళీ గోదాము లను సమీపంలో గల కోనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం సమీపంలో గల గోదాములను ధాన్యం భద్ర పరిచేందుకు హైర్ పద్దతిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ఏప్రిల్ 17 లోగా గ్రామాలకు / వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల అలాట్మెంట్ పూర్తి చేయాలి..**

**-ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి..**

**వేములవాడ, ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని, మన జిల్లాలో రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 7000 ఇండ్లు మొదటి విడతలో నిర్మిస్తున్నామని కలెక్టర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై పలు సూచనలు చేశారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 2,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే 5 తరువాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు నాలుగు దశలలో సహాయం అందుతుందని, బేస్మెంట్ పూర్తయితే 1లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ పూర్తయితే 1లక్ష , స్లాబ్ నిర్మాణం జరిగినప్పుడు 2 లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత 1 లక్ష చొప్పున మొత్తం 5 లక్షల రూపాయల ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు .మన జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో 1023 ఇండ్లు మంజూరు చేశామని, వీటిలో 282 ఇండ్లు మాత్రమే ఇప్పటివరకు మార్క్ చేయడం జరిగిందని, పెండింగ్ లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చూడాలని, ముందస్తుగా నిధులు ఇబ్బందులు ఉన్నవారికి స్వశక్తి మహిళా సంఘాల ద్వారా రుణం అందించి పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, పిడి. హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి , జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ గా మోరే గణేష్



**శంకరపట్నం:ఎప్రిల్ 15 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ప్రొఫెసర్ కోదండరాం స్థాపించిన తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ గా పార్టీ సీనియర్ నాయకులు మోరే గణేష్ ఎన్నికైనట్లు టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు ప్రధాన అనుచరుడు మోరే గణేష్ టీజీఎస్ లో కార్యకర్త స్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ..యువజన సమితి జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కార్యదర్శిగా పలు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు కరీంనగర్ జిల్లాలో అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించడం పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న మోరే గణేష్ జిల్లా కన్వీనర్ గా ఎన్నిక కావడంపట్ల టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు,సతీష్ రెడ్డి,స్రవంతి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గా ఎంపికైన మోరే గణేష్ మాట్లాడుతూ.. "తెలంగాణ జన సమితి పార్టీని కరీంనగర్ జిల్లాలో నిర్మాణాత్మకంగా గ్రామశాఖ నుండి జిల్లా స్థాయి వరకు బలపరచడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నేటి నుండే ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గణేష్ ను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

## ఎల్లవేళలా అందుబాటులో ఉంటను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**హనుమకొండ ఏప్రిల్ 15(మనవార్త ప్రతినిధి ):** మంగళవారం హనుమకొండ,రాంనగర్ లోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసనిచ్చారు. సమస్యలను వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలు అవసరార్థలు పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ...



**శంకరపట్నం:ఎప్రిల్15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలోని మాధవసాయి గార్డెన్ లో మంగళవారం బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు.ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు శంకరపట్నం మండలం నుండి 2000 మంది తరలిరావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదని ఇరవై నెలల్లో ఆ పార్టీకి తీవ్ర వ్యతిరేకం వచ్చిందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో తిరిగి అధికారం లోకి వస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటా మైపాల్,మాజీ జెడ్పిటిసిలు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,పొద్దుటూరి సంజీవరెడ్డి,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి,నాయకులు సతీష్ రెడ్డి,చౌడమల్ల వీరస్వామి,మోరె శ్రీనివాస్,కాటం వెంకటరమణారెడ్డి, గూళ్ళ రమేష్,నరసింహ రెడ్డి,గజ్జెల్లి హనుమంతు,మెరుగు శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ , ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శంషాబాద్ నోవేటెల్ హోటల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో(సిఎల్పీ) లో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులతో కలసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్తులకు, పేదలకు అన్న వితరణ కార్యక్రమం



**వేములవాడ ఏప్రిల్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ: రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నార్తులకు లింగాల వైష్ణవి జన్మదినం సందర్భంగా అర్నార్థులకు పేదలకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా లింగాల వైష్ణవి వారి తల్లిదండ్రులు లింగాల తిరుమల్ దీపిక వారి చేతుల మీదుగా అన్నం ప్యాకెట్లు వాటర్ బాటిళ్లు పేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు లింగాల వైష్ణవి కి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదించాలని కోరుకున్నారు ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల ను ఇలా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ద్వారా పేదల కు అన్నార్తులకు ఆకలి తీర్చిన వారం అవుతామని ఇంకా ఎవరైనా మీ పుట్టినరోజు వేడుకలు వివాహ వేడుకలు జరుపుకోవాలని అనుకుంటే, పేదలకు అన్నార్తులకు అన్నదానం నిర్వహించాలి అనుకుంటే మా రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ని సంప్రదించండి అని ట్రస్ట్ సభ్యులు కోరారు సంప్రదించవలసిన నెంబర్ చేకుర్తి నవీన్ 9032221325, దెబ్బటి ప్రవీణ్ 8121312315 నెంబర్లను సంప్రదించండని తెలిపారు.

## పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ లు సాధనకై చలో సెక్రటేరియట్



**హనుమకొండ కె యు ఏప్రిల్ 15(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ల సాధనకు ఏప్రిల్ 17న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు తెలియజేశారు. కేయూ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 15 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్స్ స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించి అధ్యాపక నియామకాలలో ప్రాధాన్యత కల్పించిన తర్వాతనే అధ్యాపక నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 21 లో కూడా మార్పులు చేయటమే కాదు నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని కూడా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేసినారు.అధ్యాపక నియామకాలలో ప్రధాన అర్హత అయిన పిజిని పరిగణలోకి తీసుకుంటూ అత్యున్నత విద్యార్హత అయిన పి హెచ్ డి కి ఎక్కువ వెయిటేజ్ కల్పించాలని అభిప్రాయపడ్డరు.పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్ర నాయక్ మాట్లాడుతూ పనిచేయటానికి పనికి వచ్చే పార్ట్ టైం అధ్యాపకులు అవకాశాలకు పనికిరారా అని ప్రశ్నించారు 15 సంవత్సరాల కు పైగా సేవలు అందిస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అభిప్రాయపడినారు. పార్ట్ టైం అధ్యాపకులు తమ డిమాండ్ల సాధనకై ఏప్రిల్ 17న నిర్వహించ తలపెట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పెద్ద ఎత్తున అధ్యాపకులు తరలిరావాలని విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్ పార్ట్ టైం అధ్యాపకులు డాక్టరేట్లు తిరునహరి శేషు, సురేష్, రమేష్ ,రాజన్న, శ్రీధర్,ప్రభాకర్, భాగ్యమ్మ ,వినోద, శంకర్, కిరణ్ ,సంజీవ్ ,విజయ్ కుమార్, జ్యోత్స్న,వాణిదేవి, ప్రశాంత్, నవీన్,మౌనిక,సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,హాశీష్ ఆయిల్ తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు



**హనుమకొండ ఏప్రిల్ 15(మనవార్త ప్రతినిధి):** మంగళవారం హన్మకొండ ఎస్.ఐ. పరుశురాములు, రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక్క ఆటో, బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పట్టుకొని విచారించగా వారు కోటగిరి సాయి వినయ్, శ్రీనివాస్ సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ అని ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియా రవీందర్, ములుగు పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ పది ఎక్స్ లు ఇచ్చినాడని, అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే పరిచయం అయి వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు. అందజ 3 వారాలక్రితం హరి, సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగారెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000 రూపాయలు ఉంటుందని చెప్పి, హరి అన్న రామూర్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు, 10 రోజుల క్రితం లావుడియా రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు. ఇందులో నుండి 2.కిలోల గంజాయి ని కుశాల్, హరీష్, జై సింహ,లకు అమ్మి, మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు. తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉందని చెప్పి ఎవరికీ ఐన అమ్ముదామని చెప్పగా ఈరోజు రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లాగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్, హరి కి ఇవ్వగా వాళ్ళు రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని చెప్పగా వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు.

## దేవాదాయ భూముల తవ్వకాలనునిలిపివేయాలి



**కల్వకుర్తి. ఏప్రిల్ 15 మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో ఉన్న రామగిరి దేవాలయ భూములకు సంబంధించిన గుట్టలను కొంతమంది కాంట్రాక్టర్లు ఇస్టారీతిన ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నారు.ఇట్టి విషయంపై గ్రామస్తులు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు బిజెపి నేత తల్లోజు ఆచారి దృష్టికి తీసుకుపోగా ఆయన ఈరోజు రామగిరి దేవాలయ భూములను బిజెపి నాయకులతోకలిసితవ్వుతున్న గుట్టలను పరిశీలించారు. వెంటనేసంబంధితఅధికారులు రఘుపతి పేట విలేజి సెక్రెటరీ స్థానిక ఎమ్మార్వో , సీఐ, ఎంపీడీవోవారికార్యాలయంలో కలిసి వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని,ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు చేసి మట్టిని తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చూసిచూడనట్లుగావ్యవహరించడం దుర్మార్గమని అన్నారు,దేవాలయ భూములను రక్షించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం స్పందించని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి రామచంద్ర రెడ్డి నా రెడ్ల శేఖర్ రెడ్డి నరసింహ శ్యాంసుందర్ శ్రీశైలం సురేందర్ గౌడ్ నరేష్ చారి కృష్ణారెడ్డిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో వంతడుప్పుల, నారెడ్డి పల్లె, రహీంఖాన్ పేట,వెల్జిపూర్,గూడెపుపల్లె,ఓబులాపూర్,వల్లంపట్ల,కిష్టారావు పల్లె,రంగపేట,కందికట్కూర్,పోత్తూర్,గాలిపల్లి,జవార్ పేట,ముస్కాన్ పేట గ్రామాల్లో మంగళవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్.ఈ సందర్భంగా ఎలగందుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని,పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం వాణిశ్రీ,కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరేశం,మచ్చ రాజేశం,ఐరెడ్డి సురేందర్ రెడ్డి,కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,తిరుపతి గౌడ్,రాంప్రసాద్,సత్య రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మండలంలోని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఐకెపి సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీరు రాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**–పట్టించుకోని అధికారులు...**

**జహీరాబాద్, ఏప్రిల్ 15 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గంలో గత నాలుగు రోజుల నుండి తాగు నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు అప్పం శ్రవణ్ అన్నారు. జహీరాబాద్ పట్టణం శాంతి నగర్, హౌసింగ్ బోర్డు, హమాలీ కాలని, రాంనగర్ తో పాటు పలు కాలనీలలో మంజీరనీరు రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులను సంప్రదించే ప్రయత్నం చేస్తే పురపాలక కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదు, ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచి నీరు అందించాలన్న ప్రయత్నం కూడా అధికారులు చేయడం లేదన్నారు. ఎండాకాలం కావడంతో ప్రాజు తాగే నీటి కొరకు నానా తంటాలు పడుతున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వేసవి కాలం కాబట్టి పిల్లలు, సీనియర్ సిటిజన్లు అవస్థలు పడుతుంటారని, ప్రతిఒక్కరూ మినరల్ వాటర్ కొనుక్కొని తాగలేరని అన్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.

## వేలంగి ప్రేమ్ సాగర్ మూడోసారి మాల సంఘం అధ్యక్షునిగా కొనసాగింపు



**సైదాపూర్ : ఏప్రిల్:15**
**(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్వేపేట గ్రామంలో మాల సంఘం అధ్యక్షుడిగా వేలంగి ప్రేమ్ సాగర్ మూడవసారి మాల సంఘం అధ్యక్షునిగా కొనసాగింపు మాల సంఘం నాయకులు గ్రామ ప్రజలు సర్వేపేట మాల సంఘం అధ్యక్షునిగా వేలంగి ప్రేమ్ సాగరకు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వేలంగి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ మూడవసారి సర్వేపేట మాల సంఘం అధ్యక్షునిగా కొనసాగింపు పట్ల సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని ప్రతిక్షణం ప్రతి నిమిషం సంగం కోసం సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన దారిలో నడుస్తాను అని జాతి కోసం జాతి ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తాను అని తెలిపాడు.

# బిఆర్ఎస్ పార్టీకి రజతోత్సవ సభ ప్రతిష్టాత్మకం



**–ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది తరలింపు..**
**–ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి...**
**గజ్వేల్ ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ ప్రస్థానంలో వరంగల్ సభ అత్యంత ప్రతిష్టాత్మకమని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్, గజ్వేల్ లలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గులాబీ పార్టీ అధినేత కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా బిఆర్ఎస్ జండా రెపరెపలాడుతుండగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా రజతోత్సవ సభకు తరలి రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలను ఏకం చేసి సమైక్యపాలకుల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కెసిఆర్ చరితను ఎవరూ కాదనలేని సత్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వందలాది పథకాలకు రూపకల్పన చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు తెలిపారు. అలాంటి నేతకు బాసటగా నిలుస్తూ పార్టీ శ్రేణులు పూర్వవైభవాన్ని తెచ్చే బాధ్యతను భుజాన వేసుకోవాలని చెప్పారు. అయితే రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉండగా, కెసిఆర్ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు ప్రతిక్షణం తాము అందుబాటులో ఉంటామని, త్వరలోనే కెసిఆర్ ను గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు కలిసి ముచ్చటించే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రంగాల్లో గజ్వేల్ ప్రాంతాన్ని తీర్చిదిద్దిన ఆయనకు ఉండపడి ఉండాలని, పార్టీ కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. రైల్వే లైన్ ఏర్పాటు, వివిధ పరిశోధన, యూనివర్సిటీల స్థాపన, జిల్లా ఆసుపత్రి, ఎడ్యుకేషన్ హబ్, మహతి ఆడిటోరియం, సమీకృత భవన సముదాయం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ వంటి అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడె%శీ% కృష్ణారెడ్డి, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం

**హనుమకొండ ఏప్రిల్ 15(మనవార్త ప్రతినిధి):**ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ,రాథోడ్ రమేష్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం గెజిటె ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు.తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యలపై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని అన్నారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 ( మన వార్త ప్రతినిధి)** పఠాన్చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా నూతన వధూవరులు రాగం జాగృతి అనిరుధ్ యాదవ్ చాదర్ సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు తన డివిజన్ మరియు నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఒక వరం సీఎం రిలీఫ్ ఫండ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్



**కల్వకుర్తి. ఏప్రిల్ 15. మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని 17వ వార్డు కు చెందిన జనార్ధన్ కి550000సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎజాస్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం అని ఎంతగానో ఆసరానిస్తుందని కల్వకుర్తి మున్సిపాలిటీ17వ మాజీకౌన్సిలర్. షేక్. ఏజాస్. పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కల్వకుర్తి మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన జనార్ధన్ కు మంజూరైన 52,000/- వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో బాధితులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. తన మెరుగైన వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు లబ్ధిదారుడు జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సీతంపేట గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని

# కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సీతంపేట గ్రామపంచాయతీ ఎదుట ధర్నా




**భద్రాది కొత్తరం జిల్లా ఏప్రిల్ 15 (మనవార్త ప్రతినిధి)**
సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీతంపేట గ్రామ శాఖల ఆధ్వర్యంలో సీతంపేట గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూక్య శంకర్ అధ్యక్షతన సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీతంపేట గ్రామపంచాయతీ వాసులు ధర్నా నిర్వహించారు ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ సీతంపేట పంచాయతీలు సీతంపేట పంచాయతీ నుండి సీతంపేట గ్రామంలో నుండి రాఘవపురం గ్రామం వరకు రోడ్డు బిటి రోడ్డు వేయాలని ఈ యొక్క బీటీ రోడ్డు వేసినట్లయితే రాఘవపురం గ్రామానికి సీతంపేట గ్రామానికి సుమారు 7 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉందని అదేవిధంగా సీతంపేట పంచాయతీ కాసాని లక్ష్మీ నగర్ లో 38 మందికి ఇలా పట్టాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టాలి ఇచ్చి ఇంటి నెంబర్లు ఇవ్వకుండా కనీసం మౌలిక వసతులు కరెంటు సౌకర్యం కల్పించకుండా మీనమేషాలు లెక్కబెడుతుందని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ కూడా కాసాని లక్ష్మీ నగర్ లో ఉన్నటువంటి నివాసులు మౌలిక వసతులు నోచుకోక గ్రామం ఉందని ప్రభుత్వం ప్రకటించిన పథకాలు రేషన్ కార్డులు పెన్షన్లు కొత్త పెన్షన్లు రావట్లేదని ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో వచ్చినటువంటి పేర్లు కొంతమందికి వచ్చినయని కొంతమంది అధికార పార్టీ వారికే యొక్క ఇందిరమ్మ ఇల్లు వచ్చినయ్ అని ప్రభుత్వం వెంటనే స్పందించి సీతంపేట పంచాయతీలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతావని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిలక వెంకట రామయ్య గారు శాఖ కార్యదర్శి మురిపిటి నాగయ్య సుగుణ శోభన్ బంగారి శాఖ కార్యదర్శి బంగారి పేరు సిపిఎం సీనియర్ నాయకులు కొమర రెడ్డి మంగీలాల్ ఆకుల వెంకటరమణ చిన్నమ్మాయి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా సహాయం చేసే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి. ఏప్రిల్ 15. మన వార్త ప్రతినిధి**
చారకొండ మండలం,జేపల్లి గ్రామపంచాయతీ నెమలిగుట్ట తండాకు చెందిన రాత్లావత్ గోగ్లికొంతకాలంగాఅనారోగ్యంతోబాధపడుతూఆదివారంరోజునమరణించడం జరిగింది. ఈ విషయం మున్నా రాథోడ్ ధ్వారామిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీజడ్పిటిసిఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నా రాథోడ్, కేలవత్ నాయక్, శ్రీను నాయక్, కొర్రవత్ గోపాల్ నాయక్ తో పాటు బిఆర్ యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి...



**–సామాజిక కార్యకర్త: కొరిమి వెంకటస్వామి...**
**శంకరపట్నం:ఎప్రిల్ 15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సిపిఐ,ఎంఎల్ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి అన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. మావోయిస్టులు ఈ రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని ప్రకటించినందున ఈ చర్చలు జరపడం సరి అయిన చర్యని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనా ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం ఎవరికి లేదని ఆయన తెలిపారు. ఎవరు తప్పు చేసినా చట్టం ప్రకారం శిక్షించవలసిందేనని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి నిర్ణయంతో ఈ చర్చలు జరపాలని వెంకటస్వామి కోరారు. భారత ప్రభుత్వం శాంతి భద్రతల సమస్య లాగానే చూస్తుందని అందుకే వారిని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. దోపిడి ఉన్నంతకాలం నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. వారి సమస్యను సానుభూతి తోటి పరిష్కరించినప్పుడే సమస్య తగ్గించవచ్చని ఆయన అన్నారు. దేశంలో అందరికీ కూడు,గూడు,విద్య,వైద్యం, దొరుకుతే నక్సలైట్లతో కలిసి అడవిలో బ్రతకడానికి ఎవరు ఇష్టపడరని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టులతో చర్చలకు తక్షణమే తగిన వాతావరణం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారును వెంటనే ఎత్తివేయాలని,చతిస్గడ్ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆదివాసిల అనిచివేత వెంటనే ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని వెంకటస్వామి డిమాండ్ చేశారు.

## విద్యుత్ స్తంభాలు తొలగించకుండానే రోడ్డు విస్తరణ పనులు..



**-బీజేపీ మానకొండూరు నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాకే పనులు చేపట్టాలని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తిని స్వామి గౌడ్ మాట్లాడుతూ రోడ్డుపై విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని స్తంభాలు తొలగించకుండానే పనులు చేపడుతుండటంతో స్వామి అగ్రహం వ్యక్తం చేశారు,స్థానిక ప్రజాప్రతినిధులు, సెస్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ ఏప్రిల్ 15(మనవార్త ప్రతినిధి):** జిల్లాలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరులోగా అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి దశలో సొంత స్థలం ఉన్న అత్యంత నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదలైందని మిగిలిన గ్రామాలలో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరీ కోసం నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా వచ్చిన లబ్ధిదారుల ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి మంజూరుకు ప్రతిపాదిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఇల్లంతకుంట ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ భూమి పూజ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు కేటాయించారు. అందులో భాగంగా సోమవారం రోజున తాళ్లపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పల్లె సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్,ఉపాధ్యక్షులు గుంటి మహేష్,బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్,చక్రాల కార్తీక్,గ్రామ ప్రజలు సింగిరెడ్డి వెంకటరామ్ రెడ్డి,అబ్బు నారాయణరెడ్డి,అబ్బు శ్రీనివాస్ రెడ్డి,సామ భాగ్యరెడ్డి,నాంపల్లి హరీష్,కనకయ్య,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంల అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాడా ఉత్సవాలు



**వేములవాడ , ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ వట్టెంల1 వ అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు వట్టెంల అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు పోషణ విలువ చేసే ఆహార పదార్థాలు సమ్ మమ్ పిల్లలకు ఇవ్వాలి అన్నారు పోషకాలు మరిము తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాలు గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే తల్లులకు రక్తహీనత తల్లులకు చెప్పడం జరిగింది రెండున్నర సంవత్సరాల నుండి 3 సంవత్సరాల పిల్లల ఎదుగుదల తక్కువ ఉన్న వాళ్లకు బరువులు కొలతలు నిర్వహించారు పోషణ విలువ పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలంతలు తీసుకోవాలి అని అంగన్వాడి టీచర్లు తెలిపారు కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఉమరాణి అంగన్వాడి టీచర్లు జ్యోతి భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది గర్భిణి స్త్రీలు బాలింతలు ఆయ రమ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయు రాజన్న సిరిసిల్ల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అధ్యాపకులు ధర్నా మరియు నిరవధిక సమ్మె




**-వేములవాడ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాలలో నిరవదిక ధర్నా...**

**వేములవాడ , ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ పిలుపు మేరకు తేది 15/4/2025 నాడు కళాశాలలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు ధర్న చేసి ప్రిన్స్ పాల్ కి 19/4/25 నుండి నిరవధిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది . ఇందులో భాగంగా 16/4/9025 వ తేదీన హైదరాబాద్ లో నీ ఇందిరా పార్క వద్ద రాష్టలలో 12 విశ్వవిద్యాలయాలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యపల మహాదర్నాను జయప్రదం చేయడం కోరకు కళాశాలలో ఉన్నా అన్ని విభాగాల కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొంటున్నట్టు తెలియజేయడం జరిగింది.మా సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే సానుకూలంగా స్పందించి 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేసున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో డి .భాస్కర్ బి.రంజిత్ కుమార్ ఎస్ శ్రవణ్ కుమార్ బి.రవి కుమార్ మరియు ఇందులో కళాశాలలో పనిచేస్తున్న అన్ని విభాగాలల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

## ఈ నెల 27న గర్జించబోతున్న గులాబీ జెండా



**ఎల్కతుర్తి ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరిగే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు వస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచిస్తుంది మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి కేసిఆర్ ప్రభుత్వమే రావాలి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం జరుగుతది అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయి భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము కేసిఆర్ మా గ్రామంలో సభ నిర్వహించడం మా గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని వారు స్వచ్ఛందంగా అంటున్నారని తెలిపారు అందుకు మనస్ఫూర్తిగా సభ కోసం భూమిలు ఇచ్చిన చింతలపల్లి రైతులకు బిఆర్ఎస్ పార్టీ తరఫున మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మండల సీనియర్ నాయకులు యేల్తూరి స్వామి తంగేడ మహేందర్ తంగేడ నగేష్ కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ మహిపాల్ రెడ్డి జూపాక జడ్సన్ మదార్ చదిరం నాగేశ్వర్ ప్రేమ్ సాగర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ భాస్కర్ కోరే రాజ్ కుమార్ ఉట్కూరి కార్తీక్ డెంగు రమేష్, అడ్డూరి నవీన్,బొంకురి కార్తీక్ భగవాన్ అడ్డూరి అనిల్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం..



**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆలయ మాట్లాడుతూ సోషల్ మీడియా సైనికులకు పలు సూచనలు పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం , ఉచిత విద్యుత్తు , 500 లకు గ్యాస్ సిలిండర్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విసృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. ఎలాంటి భేదాభి ప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బల పరచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని , పనిచేసిన గారికి ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు , సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధన్ కార్యక్రమంలోపాల్గొన్నస్థానికశాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి. ఏప్రిల్ 15. మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో [illegible] కాంగ్రెస్.పార్టీజెండాఆవిష్కరణచేసి,పాదయాత్రను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మార్పు కోసం ప్రయత్నాలు చేయడం అంటే రాజ్యాంగ నిర్మాతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.నిఅవమానపరచడమే అని పేర్కొన్నారు. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

## సీడ్ ప్లాంట్ లలో పోలీసుల తనిఖీలు..



**శంకరపట్నం:ఎప్రిల్15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులోని కావేరి,చైతన్య సీడ్ ప్లాంట్లలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు నివాసం ఉంటున్న గదులను మంగళవారం హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకటి, కేశవపట్నం ఎస్సై రవి తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు సేవిస్తున్నారన్న కోణంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీల ఆధార్ కార్డులను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. వారి వెంట ఏఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మే 14న మిస్ వరల్డ్ టీం రాక

**ములుగు ఏప్రిల్ 15 మనవార్త జిల్లా ప్రతినిధి జి. కవిరాజు**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హొటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు.సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని,సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ హాకీ క్లబ్ నూతనకమిటీ ఏకగ్రీవ ఎన్నిక..



**హుజురాబాద్,ఏప్రిల్ 15 ( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ హాకీ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వహై స్కూల్ క్రీడా మైదానంలోనీ హాకీ క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్ గుడ్డేలుగుల సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తోట రాజేంద్రప్రసాద్,సెక్రటరీగా బొడిగ తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులుగా,భూసారపు శంకర్,ఆరెల్లి రమేష్,వేముల రవికుమార్, ఎండి యూసుఫ్,జాయింట్ సెక్రెటరీగా శ్యాంసుందర్, సిహెచ్ రాజు, జి ప్రదీప్, ఎన్ సాయి కృష్ణ,ట్రెజరరిగా ఏం రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే రాజేష్, ఎస్ విక్రమ్, యు భాస్కర్ రెడ్డి, ఏం వినయ్, పి సాంబరాజు. కోచ్గా ఎం విక్రమ్, సలహాదారులుగా జి,సమ్మయ్య, పవన్ కుమార్, బీ రఘు, సిహెచ్ శ్రీనివాస్, కే బిక్షపతి, ఇ.జాని, నల్ల బాలరాజు,కార్యవర్గ సభ్యులుగా పరబ్రహ్మం,సన్నీ, వినీత్, విపుల్, రోహన్,రాజకుమార్, వంశీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా హాకీ కి తోడ్పాటు అందిస్తూ అనేక టోర్నమెంట్లు నిర్వహించామని, ఇకమీద కూడా టోర్నమెంట్లు నిర్వహించేందుకు హాకీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సజ్జు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు తిండి పెట్టడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి

**శంకరపట్నం:ఎప్రిల్15 (మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కొడుకు కోడలు తిండి పెట్టడం లేదంటూ ఓ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన ఆసరి ఐలయ్యకు ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు. తన భార్య సారమ్మ చిన్న కొడుకు గణపతి ఇద్దరూ మరణించగా.. ఉంటరిగా జీవనం సాగిస్తున్న ఐలయ్యకు పెద్ద కొడుకు సదయ్య కోడలు సారమ్మ తిండి పెట్టకపోగా, ఇంటి నుండి గెంటి వేశారని బోరున విలపించాడు. మానసికంగా,శారీరకంగా భయభ్రాంతులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని ఐలయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## చేపల మార్కెట్ ను పాత మార్కెట్ కు తరలించాలి..



**జమ్మికుంట, ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో విక్రయిస్తున్న చేపల మార్కెట్ పాత మార్కెట్ తరలించాలని ఫిషరీస్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయజ్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన మచ్యకారులు చేపలు విక్రయిస్తున్నారని, రోడ్డు ప్రక్కన విక్రయాలు కొనసాగించడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని,ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చేపల విక్రయాలు చేస్తున్న మచ్యకారుల కోసం పాత మార్కెట్ లో గదులు ఏర్పాటు చేసి చేపల మార్కెట్ ను తరలించి సజావుగా చేపల విక్రయాలు చేసుకోవడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో రాజేష్ తోపాటు పలువురు మచ్యకారులు పాల్గొన్నారు.

## ఎంపీ స్వంత నిధులతో బోర్ వెల్స్ మంజూరు



**మన వార్త. మల్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15. కుందారపు రమేష్**
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన స్వంత నిధులతో మల్యాల మండల పరిధిలోని నాలుగు గ్రామాలు అయిన బల్వంతాపూర్, మద్దుట్ల, గొల్లపల్లి, తాటిపల్లిలో బోర్లను మంజూరు చేశారని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు తెలిపారు ఈ సందర్భంగా నీటి సమస్య ఉన్న ప్రాంతం బల్వంతాపూర్ ప్రభుత్వ పాఠశాల, గొల్లపల్లిలో బోర్లను ఈరోజు ప్రారంభించారు. నిధులు మంజూరు చేసినందుకు బీజేపి అధ్యక్షులు గాజుల మల్లేశం, సంగని రవి ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఎంఈఓ జయసింహా రావు, హెచ్ఎం శ్యాం సుందర్, దొడ్డి హరీశ్, ఎన్నం చంద్ర శేఖర్, మల్లేశం,, పిల్లి రాజశేఖర్. కెల్లేటి రమేష్. నులుగొండ సురేష్. గడ్డం చిన్న మల్లేశం. గడ్డం నడిపి మల్లేశం. గడ్డం నాగరాజ్. బొమ్మన పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ను కలిసిన బిజెపి నాయకులు



**గజ్వేల్ ఏప్రిల్ 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ జన్మదినం సందర్భంగా సిద్దిపేట బీజేపీ పార్టీ ఆఫీసులో ఘనంగా బైరి శంకర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని బైరి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో బండారు మహేష్, పెండ్యాల పెండ్యాల శ్రీనివాస్, బారు అరవింద్, పంజాల వెంకట్ గౌడ్, పొట్టి లక్ష్మణ్, ఆనంద్ సాయి, దయానంద చారి, రెక్కీ గౌడ్, సిద్ధల చందు, అభి, మధు, మహిళా మోర్చ నాయకురాలు ఆలేటి సుమతి, మంతూరి మమత, చింత సరిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం కల్వకుర్తిమాజీసర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**ఏప్రిల్ 15 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఈరోజు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణానికి చెందిన 27 మంది లబ్దిదారులకు రూ. 9లక్షల విలువ గలసీ.ఎం. ఆర్.ఎఫ్.సహాయ నిధి చెక్కులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్.రెడ్డిలుఅందజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, హన్మనాయక్, రవి,చిత్తరి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,రేష్మ, నాయకులు పుస్తకాల రాహుల్, మిరియాల దామోదర్ రెడ్డి,పాండు రంగా రెడ్డి, శంకర్ నాయక్,కేశవులు, పోలా ప్రవీణ్,విక్కీ భాయ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం,పరశురాం శివ,లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు

## వడ దెబ్బ పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి..



**–హెల్త్ ఎడ్యుకేటర్ ఏ మోహన్ రెడ్డి...**
**జమ్మికుంట, ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి):**
వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రత పెరగటం వల్ల కార్మికులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణంలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు వడ దెబ్బ పై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఇటుక బట్టి కార్మికులకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కార్మికులు రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఎండ వేడిమికి డి హై డ్రె షన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఇటుక బట్టి కార్మికులందరికీ ఓ ఆర్ ఎస్ పాకెట్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ఏఎన్ఎం రజిత, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశ రహిమా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఈ వికలాంగుడిని గుర్తించాలి



**వేములవాడ ఏప్రిల్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నీరు పేద ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ మంగళవారం రోజున తన ఆరోగ్యం సరిగా బాలేక కొండగట్టు అంజన్న దర్శించుకోవడానికి వెళ్లిన వికలాంగుడు ఓదెల నరేష్ దర్శనము అనంతరం బయటకు వెళ్లే దారిలో కొంతమంది వృద్ధులను కొంతమందికి కండ్లు లేని వాళ్లను చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందని తన మనసు చలించి తన దగ్గర డబ్బులు లేకున్నా ఉన్న కొద్ది గొప్పలో సహాయం చేద్దామని కండ్లు లేని వాళ్లకు తనవంతుగా పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు వికలాంగుడు నరేష్ ది చాలా పేద కుటుంబం రెక్కడితే దొక్కదాని ఇతని పరిస్థితి అయినా ఒకరికి సాయం చేస్తే దేవుడు మనకు సహాయం చేస్తాడని అన్న ఆలోచనతో పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు కరోనా టైంలో కూడా చాలా మందికి మాస్కులు పంపిణీ చేశారు కరోనా టైంలో వికలాంగుడు నరేష్ ది కుటుంబం రోడ్డు పాలైంది అయినా సేవా కార్యక్రమాలు చేస్తాన్నాడు డిగ్రీ వరకు చదువుకున్న ఇంతవరకు ఎటువంటి ఉద్యోగం రాలేదు 2011 నుండి పోటీ పరీక్షలు రాసిన ఈనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు తెలంగాణ ప్రభుత్వం ఇతన్ని గుర్తించి ఆదుకోవాలని కొండగట్టు అంజన్నను మనస్ఫూర్తిగా కోరుకున్నాడు...

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..




**జమ్మికుంట,ఏప్రిల్ 15( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని బ్రిడ్జి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యారు. జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలానికి చెందిన పూరంశెట్టి తిరుపతి (35) గా పోలీసులు గుర్తించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.మృతిని భార్య సృజన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు.సిఐ వివరాల ప్రకారం మృతుడు తిరుపతి తన భార్యను జమ్మికుంట బస్టాండ్ నుండి ఇంటికి తీసుకు వెళ్లడానికి తన ఎలక్ట్రికల్ స్కూటీపై మోత్కులగూడెం నుండి జమ్మికుంట బస్టాండ్ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టీఎస్ 25 %% 2940 నంబర్ గల డిసీఎం వ్యాన్ నడుపుతున్న వ్యక్తి అతివేగంగా మరియు అజాగ్రత్తగా వస్తూ మృతుడు వెళుతున్న స్కూటీని ఓవర్ టేక్ చేయబోయి స్కూటీ పై పెట్టుకున్న ఫెన్సింగ్ వైర్ ను తాకి బండి కింద పడగా డిసిఎం వ్యాన్ వెనక టైర్ కింద పడి మృతి చెందినట్లు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.